క్లుప్తంగా

తాటిపర్తి జన్మదిన వేడుకల్లో దద్దాల


ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్తున్న దద్దాల

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పుట్టిన రోజు వేడుకల్లో కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. యర్రగొండపాలెంలో ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ను గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాంధ్లపర్తి ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

8న బహిరంగ వేలం

టంగుటూరు: టంగుటూరు గ్రామ పంచాయతీకి సంబంధించి 36 దుకాణాలు, 13 ఖాళీ స్థలాలకు మార్కెట్ ఫీజుకు ఈ నెల 8న బహిరంగ వేలంనిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా పంచాయతీ కార్యాలయంలో వివరాలు తెలుసుకోవాలన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి


సీతారాంపురంలో మాట్లాడుతున్న ఎస్సై మాధవరావు

హనుమంతునిపాడు: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎం మాధవరావు అన్నారు. మండలంలోని సీతారాపురం గ్రామంలో గురువారంరాత్రి పల్లె నిద్ర కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై లైంగిక దాడులపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలతో బయటపడవచ్చన్నారు. గ్రామాల్లోని కూడళ్లలోసీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న చైర్మన్ గఫార్

కనిగిరిరూరల్: కార్మికుల శ్రేయస్సు కోసం, చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, ప్రయోజనాలు, పథకాలు, చట్టాల గురించి వివరించారు. ఈ–శ్రమ్, లేబర్ కార్డును ప్రతి కార్మికుడు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ షాహీద్ మహమ్మద్, మంద్రు రమేష్, సుబ్బయ్యరాయుడు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గృహాలు కూల్చారంటూ బాధితుల నిరసన

కనిగిరి రూరల్: మండలంలోని పేరంగుడిపల్లిలో నడికుడి–కాళహస్తి రైలుమార్గంలో మధ్యలో ఉన్న కొన్ని గృహాలను గురువారం అధికారులు దౌర్జన్యంగా కూల్చివేశారంటూ బాధితులు నిరసన వ్యక్తం చేశారు. కొంతకాలంగా ఏడుగురు బాధితులకు–రైల్వే అధికారులకు మధ్య పరిహారం చెల్లింపు విషయంలో గొడవ జరుగుతోంది. అభివృద్ధికి తాము ఆటంకం కాదని.. అయితే, తమకు రావాల్సిన నష్టపరిహారాన్ని న్యాయబద్ధంగా అందించిన తర్వాతే గృహాలను ఖాళీ చేస్తామని బాధితులు స్పష్టం చేశారు. పలుమార్లు రైల్వే శాఖతో వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం ఒక్కసారిగా అధికార యంత్రాంగం, స్థానిక నేతలు కలిసి అన్యాయంగా తమ గృహాలు తొలగించారంటూ బాధితులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు.

మాజీ ఎమ్మెల్యే బుర్రా పరామర్శ

కందుకూరు: పట్టణలోని 14వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు సాదు మాధవరావు తండ్రి ఇటీవలే అనారోగ్యం కారణంగా మరణించారు. మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూధన్ యాదవ్ గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

బ్యారన్‌ల సంఖ్య:	పొగాకు సాగు విస్తీర్ణం:	పొగాకు ఉత్పత్తి :
1,245	4,952 హెక్టార్లు	8.5 మిలియన్ కేజీలు
ఇప్పటి వరకు కొనుగోలు చేసింది: కేవలం 1.1మిలియన్ కేజీలు)		క్లస్టర్ల సంఖ్య: 5

- సంక్షోభంలో పొగాకు రైతు..
- రోజు రోజుకు దిగజారుతున్న ధరలు
- కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు
- కౌలు రైతులకు భారీగా నష్టాలు
- గిట్టుబాటు ధర లేక వేలాన్ని అడ్డుకుంటున్న రైతులు
- అన్ని రకాల గ్రేడ్‌ల పొగాకు బేళ్లను కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్


వేలాన్ని బహిష్కరించి నిరసన తెలుపుతున్న పొగాకు రైతులు


బోర్డు అధికారులు, కంపెనీల ప్రతినిధులను నిలదీస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు(ఫైల్)

ఈ ఏడాది పగాకే..!


కనిగిరి పొగాకు కేంద్రంలో పొగాకు బేళ్లు


ట్రాక్టర్లపైనే పొగాకు బేళ్లు

కనిగిరిరూరల్: పొగాకు రైతు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాడు. కారణాలు ఏమైనా ఏడాది పొగాకు పంట రైతుల పాలిట పగాకుగా మారింది. గత ప్రభుత్వంలో పంట సాగు దగ్గర నుంచి.. అమ్మకాల వరకు ఎంతో ఆనందంగా ఉన్న రైతాంగానికి.. ఏ ఘడియలో కూటమి సర్కార్ అధికారం చేపట్టిందో కానీ.. రైతాంగానికి గడ్డుకాలం వచ్చింది. మిర్చి, పొగాకు, కంది, మినుము ఇలా అన్ని రకాల పంటలు నష్టపోయే పరిస్థితి నెలకొంది. కనిగిరి నియోజకవర్గంలో అత్యధికంగా వాణిజ్య పంట అయిన పొగాకును ఎక్కువగా సాగు చేస్తారు. జిల్లాలోనే నాణ్యమైన పొగాకు దిగుబడి జరిగే ప్రాంతాల్లో కనిగిరి ఒకటి. అయితే అకాల వర్షాలు మొదటి పొగాకు సాగు రైతును ఇబ్బంది పెట్టగా.. రెండో సాగుకు అధిక ఉష్ణోగ్రత కుంగదీసింది. దీనికి తోడు పొగాకు రైతును ఆదుకోవాల్సిన బోర్డు అధికారులు, ప్రభుత్వం రైతును పూర్తిగా విస్మరించడంతో పొగాకు రైతు కన్నీరు పెడుతున్నాడు.

గ్రేడ్–1 పొగాకు మాత్రమే కొనుగోలు

పొగాకు కంపెనీలు సిండికేట్‌గా మారి పొగాకు రైతులను నట్టేట ముంచుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అయినా పొగాకు రైతుల సమస్యలపై దృష్టి సారించక పోవడంతో పొగాకు కంపెనీల ప్రతినిధులు ఇష్టానురీతిగా వ్యవహరిస్తున్నారు. కనిగిరి పొగాకు బోర్డులో మార్చి 18 నుంచి పొగాకు వేలం కేంద్రం ప్రారంభం కాగా ఇప్పటి వరకు కేవలం 1 మిలియన్‌కేజీ పొగాను మాత్రమే కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రతి బ్యార్నీ నుంచి 12 బేళ్లకు అనుమతి ఉన్నా.. ఇప్పటి వరకు నాల్గు సార్లు వేలానికి వెళ్లిన రైతులకు చేదు అనుభవం మిగుల్చుతున్నారు. పొగాకు రైతు గ్రేడ్ నెంబర్(ఎఫ్ 1), పచ్చ, మీడియం, లోగ్రేడ్‌నాల్గు రకాలను వేలం కేంద్రంకు తీసుకెళ్తుండగా.. కేవలం గ్రేడ్1 పొగాకును మాత్రమే కొనుగోలు చేసి.. మిగతా వాటిని రిటన్ కొడుతున్నారు. దీంతో అనేక మార్లు పొగాకు బేళ్లను కేంద్రానికి తీసుకురావడం మళ్లీ వెనక్కి తీసుకురావడంతో రైతులకు అధిక వ్యయప్రయాసలు లోనవుతున్నారు.

ధరల్లో అడ్డంగా కోత..

గత ప్రభుత్వంలో గరిష్ట ధర కేజీ రూ.350 నుంచి రూ.360 వరకు, కనిష్ట ధర రూ.280 నుంచి రూ 270 వరకు కొనుగోలు చేయగా.. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. గత ఏడాది కనిష్ట ధరనే ఈ ఏడాది గరిష్ట ధర రూ.280 పలుకుతుంది. అంతేగాక మీడియం, లోగ్రేడ్ పొగాకు బేళ్లను కొనుగోలు చేయక పోతుండటంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఏడాది పంట సరిగ్గా దిగుబడి రాక.. పెట్టుబడులు పెరిగి.. గిట్టుబాటు ధర లభించక పోవడంతో పొగాకు రైతుల పాలిట పగాకుగా మారింది.

గుట్టలు గుట్టలుగా పొగాకు నిల్వలు..

ఈ ఏడాది అకాల వర్షంతో మొదటి కొట్టుడు పంట నాణ్యత కొంత మేర తగ్గగా.. రెండో కొట్టుడుకు మంచి నాణ్యత పొగాకు వచ్చింది. అదే రైతు రెండో విడతలో వేసిన పొగాకులో అధిక ఉష్ణోగ్రతలో పంట దెబ్బతింది. వెరసీ పొగాకు రైతుకు గడ్డుకాలం వచ్చింది. అయితే వేలం కేంద్రం వద్దకు రైతు నాల్గు రకాల బేళ్లను తీసుకెళ్లగా.. మంచి రకంగా గ్రేడ్‌ను మాత్రమే తీసుకోవడంతో మిగతా బేళ్లను ట్రాక్టర్లలో ఇంటికి తీసుకువెళ్లలేక, అదనపు పెట్టుబడి పెట్టలేక రైతు పొగాను గుట్టలు గుట్టలుగా ఇంట్లోనే పేర్చుకుని దిగాలు చెందుతున్నాడు.

కొనసాగుతున్న నిరసనలు..

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గత శనివారం రైతులు పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులను ఆదుకోవాలని రైతులు నిరసన చేశారు. అయితే తాజాగా మాచవరం, భూతంవారిపల్లి, తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ వద్ద ఉన్న అన్ని రకాల గ్రేడ్‌ల పొగాను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వేలం కేంద్రాన్ని నిలిపివేసి నిరసన తెలిపారు. బుధవారం మాచవరం, భూతంవారిపల్లి తదితర గ్రామల క్లస్టర్‌ను 590 పొగాకు బేళ్లు రాగా. కేవలం ఆరు కంపెనీల ప్రతినిధులు మాత్రమే పాల్గొన్నారు. వాటిలో గ్రేడ్ 1 రకానికి చెందిన కేవలం 6 బేళ్లను మాత్రమే ఆయా కంపెనీల ప్రతినిధులు కొనుగోలు చేయడంతో రైతులు వేలాన్ని అడ్డుకున్నారు. కనీసం మీడియం, లేదా లోగ్రేడ్ పోగాకు బేళ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. పొగాకు రైతులకు అన్యాయం జరుగుతుంటే బోర్డు అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా మేడే వేడుకలు


పామూరులో మేడే వేడుకల్లో నినదిస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు


టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు


కనిగిరి: సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ..

కనిగిరిరూరల్: మేడే వేడుకలను కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూల అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీలు, జెండా ఆవిష్కరణలు, సభలు, సమావేశాలు నిర్వహించారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై రవీంద్రబాబులు, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ అన్నారు. స్థానిక దర్శి చెంచయ్య భవన్ వద్ద జీపీరామారావు, జి.బాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంతిమ విజయం శ్రామిక వర్గానిదేనని, పెట్టుబడిదారి వర్గం తన ఉనికిని కోల్పోతుందన్నారు. కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. తొలుతు స్థానిక మున్సిపల్ కార్యాలయం, తదితర యూనియన్‌ల వద్ద కార్మిక పతాకానిన ఎగురేసి, పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పందిటి మోహన్, నాసర్‌వలి, ఎస్‌డీ మౌలాలి(ఆర్టీ), పుట్టా సుబ్బారావు, సీహెచ్ పవన్, మాచేపల్లి పూర్ణ చంద్రరాజు, అశోక్, కోటయ్య, జీ కిరణ్, కోటయ్య, శ్రీదేవి, విజయమ్మ, దీపిక, శైలజ తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు మాట్లాడారు. నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి, ఎస్కే బషీరా, ప్రసన్న, శాంత కుమారి, నరేంద్ర, ఏడుకొండలు, మాలకొండయ్య, సీహెచ్ ప్రసాద్, మార్క్ పాల్గొన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు వీ మాల కొండారెడ్డి, మీగడ వెంకటేశ్వర రెడ్డి ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. డి.రాము, ఎస్కే ఖాజా రంతుల్లా, పట్నం నరసింహులు, బ్రహ్మయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మేడే వేడుకలను పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ న్యాకులు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. కార్మికులంతా ఐక్యంగా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. తొలుత సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మికసంఘ నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి సీహెచ్.రఫియా, జి.తిరుపతయ్య, వీఆర్‌ఏల సంఘం నాయకులు ఐ.రామలింగయ్య, అంగన్‌వాడీ నాయకురాలు నారాయణమ్మ, రైతుసంఘం నాయకులు తులసీరావు, బి.జేసు రత్నం, రమేష్ పాల్గొన్నారు.

పామూరు: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌తోపాటు కందుకూరు రోడ్డులో నిర్వహించగా కార్మికసంఘాల జెండాను సంఘం జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి, వజ్రాల సుబ్బారావు, పాలపర్తి మస్తాన్‌రావు, పోతల ప్రభాకర్‌లు ఆవిష్కరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక పతాకాలను సీపీఎం పశ్చిమ ప్రకాశంజిల్లా మాజీ కార్యదర్శి సయ్యద్ హనీఫ్, మండల కార్యదర్శి ఖాదర్‌బాషా, సీఐటీయూ నాయకులు కె.మాల్యాద్రి ఆవిష్కరించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఆకుల మోహన్‌రావు, ప్రసాద్, ఇర్రి వెంకటరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో మేడే వేడుకలను సీఐటీయూ నాయకులు చింతగుంత ఏసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. మూర్తి, నాయక్, బాలచంద్ర, యేసు, దానే పాల్గొన్నారు.

కొండపి: కార్మిక లోకం సాగించిన ఐక్య పోరాటాలతో దక్కిన ఫలితానికి మేడే ప్రతిరూపం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కేజీ మస్తాన్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్టాండ్ సెంటర్ కామేపల్లి రోడ్, జాళ్లపాలెం రోడ్డు హెచ్.పీ గ్యాస్, పవర్ ఆఫీస్ దగ్గర కార్మిక జెండాలను ఆవిష్కరించారు. తొలుత ఆటోలతో కొండపిలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు వందనం, రూబెన్, రెడ్డమ్మ చిన్న పేతురు, కోటిరెడ్డి, శివ, జాను, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: మేడే వేడుకలను పురస్కరించుకొని స్థానిక టోల్ ప్లాజా వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు జెండాను ఆవిష్కరించారు. నాయకులు టి.రాము, వి. మోజెస్, తిరుమల రావు, కాశీ, మల్లేష్, టోల్ ప్లాజా కార్మికులు, పాల్గొన్నారు.

కొండపి: కార్మికుల త్యాగాల గుర్తే ఎర్రజెండా అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కె. వీరారెడ్డి అన్నారు. స్థానిక టంగుటూరు రోడ్‌లోని పొగాకు వేలం కేంద్రం వద్ద మేడే కార్యక్రమంలో భాగంగా గురువారం కార్మిక సంఘాలు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. కొమ్ము రమేష్, పొగాకు బోర్డు కార్మిక సంఘ నాయకులు అంజన్న, పి.సుబ్బారావు, ఎం. సిద్ధయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, రామయ్య, వెంకటనారాయణ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సింగరాయకొండ: కార్మికలోకానికి వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ మోహన్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కూరగాయల మార్కెట్ సెంటర్ లో గురువారం మేడే దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు మేడే జెండాను ఆవిష్కరించారు.

రెపరెపలాడిన ఎర్రజెండా

కందుకూరు: మేడే సందర్భంగా కందుకూరు పట్టణంలో అన్ని సెంటర్లలో ఎర్రజెండా రెపరెపలాడింది. సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం రమణారెడ్డి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న చౌడారెడ్డి రాఘవులు స్థూపం, కోటారెడ్డి హాస్పిటల్ వద్ద ఉన్న పెయింట్ వర్కర్స్ యూనియన్, గాంధీ బొమ్మ సెంటర్‌లో టైల్స్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ కార్యాలయం వద్ద, ప్రభుత్వ ఏరియా వైద్యశాల, నాంచారమ్మ కాలనీలో ఉన్న బొల్లోజుల మాలకొండయ్య స్థూపం వద్ద, ప్రశాంతి నగర్ కాలనీ వద్ద జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ కార్మికులు కష్టపడి సాధించుకన్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం నాలుగు చట్టాలుగా సవరించి కార్మికులను అణగదొక్కె ప్రయత్నాలు చేస్తోందన్నారు. దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం కార్మికులకు ఎంతైనా ఉందని, దానికి కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ఎనిమిది గంటల పనిదినాలను నెత్తురోడి సాధించుకున్న కార్మికులకు కనీస వేతన అమలు చేయాల్సిన ప్రభుత్వాలు వాటిని కాలరాస్తున్నాయని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందన్నారు. వాటికి రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు పలుకుతున్నాయన్నారు. సీపీఐ కార్మికుల కోసం, కర్షకుల కోసం పోరాడి ఎన్నో విజయాలు సాధించి అందరికీ న్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలు తమ పార్టీ ఉనికి కాపాడుకోవటం కోసం ప్రయత్నిస్తున్నాయే తప్ప ప్రజల శ్రేయస్సుకు పని చేయడం లేదన్నారు. కార్మికులకు ఉన్న హక్కులు ఎప్పటికప్పుడు వివరిస్తూ వాటిని వారు వినియోగించుకునేలా చేయాల్సిన బాధ్యతమన అందరిపై ఉందన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కె.మురళి, వై.ఆనందమోహన్, నత్త రామారావు, డి.ఆదినారాయణ, ఎం.లక్ష్మీనారాయణ, బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, సీహెచ్ దుర్గాప్రసాద్, బుద్దిస్ట్ గాండ్ల హరిప్రసాద్, లాయర్ ముప్పవరపు కిశోర్, చనమాల రామారావు, మహిళా సంఘ అధ్యక్షుడు మండ శైలజ, వలేటి కల్పన పాల్గొన్నారు.

ఉలవపాడు: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు మండల పరిధిలో సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ వద్ద జెండాను ఆవిష్కరించారు. రామకృష్ణాపురంలో సీపీఎం జెండాను ఆవిష్కరించారు. కరేడు ర్యాంపులో పీటీపీ కంపెనీ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించిన అనంతరం జీవీబీ కుమార్ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా మరో పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కార్మికులు సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఆటో యూనియన్ నాయకులు జహీర్, చిన్నా, ఇందిరావతి, రామలక్ష్మమ్మ, శేషమ్మ, సవరం శ్రీనివాసులు పాల్గొన్నారు.

లింగసముద్రం: మండల కేంద్రం లింగసముద్రం, పెదపవనిలో మేడే వేడుకలను సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద భవన నిర్మాణ సంఘ కార్మిక నాయకులు సీఐటీయూ జెండాను ఎగురవేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కార్మికులు పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. 8 గంటల పనిదినం కోసం పోరాడాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అంగన్‌వాడీ లీడర్లు రమాదేవి, సుగుణ, మధులత, భవన నిర్మాణ కార్మికులు హజరత్, సురేష్, నాట్యమండలి గాయకుడు మిన్నెం రమేష్‌బాబు, సుభాషిణి, విజయలక్ష్మి, అపర్ణ, రమణ, సుబ్బులు, శ్రీలత, చెంచులక్ష్మి, మమత, సరిత పాల్గొన్నారు.


కొండపిలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ


సింగరాయకొండలో మేడే వేడుకలు


కనిగిరి: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్


యూటీఎఫ్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ



సీఎస్‌పురంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి


ఉలవపాడులో మేడే వేడుకలు


లింగసముద్రం: జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు


జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

దశదినకర్మకు హాజరైన ఆదిమూలపు


విజయమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సురేష్

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు తగరం రూబెన్ తల్లి విజయమ్మ దశదిన కర్మకు పార్టీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. విజయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు, రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తానికొండ రామచంద్రరావు, మాజీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్, సర్పంచ్ కె.పున్నారావు, ఉప సర్పంచ్ దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, కాకి జయపాల్ పాల్గొన్నారు.

ఘనంగా గంధ మహోత్సవం


ప్రత్యేక పూజలో పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య

మర్రిపూడి: మండలంలోని తంగెళ్లలో వేంచేసిన ఆవులయ్య హజరత్ ఖాసీం బాబా 31వ ఉరుసు మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంధాన్ని షేక్ మీరా సాహెబ్ ఇంటి వద్ద నుంచి గుర్రంపై ఊరేగించుకుంటూ దర్గా వద్దకు చేరుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. ఉరుసు మహోత్సవంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఇనుగుల సుబ్బారెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బోద రమణారెడ్డి, నాగయ్య, ఎం వెంకట్రావు పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు


వైవీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న సత్యన్నారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరిరూరల్: రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డికి రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.